సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేదీ: 29/10/2019

## జల పీపుల్స్ సహకార బ్యాంకు లిమిటెడ్, జల్గాప్ (మహారాష్ట్ర) పై భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా జరిమానా విధింపు

భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా 'ఆదాయం గుర్తింపు మరియు ఆస్తి వర్గీకరణ (IRAC) నిబంధనలు' మరియు యాజమాన్య అడ్వాన్సులు కోసం జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో విఫలమైనదన్న కారణంగా, **జల్గాప్ పీపుల్స్ సహకార బ్యాంకు లిమిటెడ్, జల్గాప్ (మహారాష్ట్ర)** పై అక్టోబర్ 24, 2019 నాటి ఆదేశం ద్వారా భారతీయ రిజర్వు బ్యాంకు, ₹25 (ఇరవై ఐదు) లక్షల రూపాయల జరిమానా విధించింది. ఈ జరిమానా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 46(4)(i), సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 47A(1)(c) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఆర్బీఐ జారీచేసిన పై మార్గదర్శకాల ఉల్లంఘనల కొరకు విధించడం జరిగింది.

ఈ చర్య, నియంత్రణ అనుపాలన లోపాల పై చేపట్టిన చర్య మాత్రమే తప్ప, వినియోగదారుల ఏ లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటు మీద ప్రభావం కలిగి ఉంటుందని ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం**

మార్చ్ 31, 2018, ఆర్థిక సంవత్సరానికి భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా జరిపిన బ్యాంకు యొక్క చట్టబద్ధమైన తనిఖీలో మిగతా వాటితో కలిపి, 'ఆదాయం గుర్తింపు మరియు ఆస్తి వర్గీకరణ (IRAC) నిబంధనలు' మరియు యాజమాన్య అడ్వాన్సులు కోసం

జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో ఉల్లంఘున జరిగినట్లు వెల్లడైంది. తనిఖీ నివేదిక/దస్తావేజుల ఆధారంగా, జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో విఫలమైనదన్న ఆరోపణల పై జరిమానా ఎందుకు విధించకూడదు అని బ్యాంకుకు నోటీసు జారీ చేయబడింది. బ్యాంకు ఇచ్చిన మౌఖిక నివేదనలను పరిగణించిన అనంతరం జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో ఉల్లంఘున వాస్తవమని నమ్ముతూ, జరిమానా విధించాలని ఆర్.బి.ఐ నిర్ధారణకు రావడం జరిగింది.

**(యోగేష్ దయాళ్)**

**పత్రికా ప్రకటన: 2019-2020/1050** చీఫ్ జనరల్ మేనేజర్